ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం | 17 డిసెంబర్ 2024 | ■ 6 పేజీలు



■ ఏజెన్సీ ప్రాంతాల్లో గణనీయంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
■ భీంపూర్ మండలం అర్లిలో 5.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
■ 6 డిగ్రీల స్థాయిలో ఉష్ణోగ్రతలతో గజగజ
■ బేలలో 6.2 డిగ్రీలు..
■ తిర్యాణి, సిర్పూర్ (యు)లో 8 డిగ్రీలు
■ మంచుదుప్పట్లో మన్యం వాసులు
■ చలి తీవ్రతతో పంటలకు తీవ్ర నష్టం..

## ఆరు డిగ్రీల నమోదు గజగజ..

# చలిచలిగా !

వైవిధ్య జిల్లా ఆదిలాబాద్, ఎండకాలం ఎండలు, వర్షకాలం వర్షాలు, చలికాలం చలి.. ఇలా తీవ్రమైన చలితో ఆదిలాబాద్ మన్యం వణుకుతున్నది. రెండు రోజులుగా చలితో పాటు ఈదురుగాలుల కారణంగా జిల్లా ప్రజలు గజగజ వణుకుతున్నారు. తెలంగాణలోనే అత్యంత ఉష్ణోగ్రతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం ఆర్లి గ్రామంలో 5.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు ప్రచారం జరుగుతున్నది. అయితే దీన్ని అధికారవర్గాలు ఇంకా ధ్రువీకరించాల్సి ఉంది.



## కదం తొక్కిన కొలాం..!

# కోలేవార్‌పై వివాదం



■ మన్నేవార్లకు ప్రభుత్వం కేటాయించిన కొలవార్ పదాన్ని తొలగించాలని డిమాండ్
■ ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా తరలివచ్చిన కొలాంలు..
■ ఐటీడీఏ కార్యాయలం ఎదుట ధార్న ■ ప్రభుత్వం వెంటనే కమిటీ ఆందోళన

అడవులే ఆటపట్టుగా మనుగడ సాగించే ఆదిమ గిరిజనులైన కొలాం లు కదంతొక్కారు. అడవి ఒడి నుంచి పోలోమని వందలాదిగా ఉట్నూర్ దారి పట్టారు. కొలాం గిరిజనులు మూకుమ్మడిగా మొదటి సారి రోడెక్కడం జిల్లా చరిత్రలోనే అరుదైన ఘటన.గతంలో జరిగిన ఆదివాసీ ఉద్యమాల్లో కొలాంలు కూడ భాగస్వాములయ్యారు. కానీ కొలాం జాతి ఏకమై స్వతంత్రంగా ఆందోళన బాట పట్టడం జిల్లాలో చర్చకు దారి తీసింది. వారి ఆందోళన ఒకే ఒక అంశంతొ ముడి పడి ఉంది. మన్నెవార్లు కొలెవార్‌గా చెలామణి అవుతు కోలేవార్ పేరిట కులం సర్టిఫికెట్ లు పొందతూ అసలైన కోలేవార్లు అయిన కొలాం ల మనుభావాలను దెబ్బతీయడమే కాకుండా కొలాంల మనుగడకే ప్రమాదం పొంచి ఉందనే భయాన్ని కొలాం గిరిజనులు వ్యక్తం చేస్తున్నారు. తమ ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకోరావాలని సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొలాం గిరిజనులు ఉట్నూర్ చేరుకొని ఉట్నూర్‌లోని ఐటిడిఎ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. మన్నేవార్లలకు ప్రభుత్వం కేటాయించిన కొలవార్ పదాన్ని తొలగించాలని కొలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టేకం భాస్కర్ డిమాండ్ చేశారు.

ఘనంగా జిల్లా స్థాయి..

## సీఎం కప్ క్రీడలు

■ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలి
■ క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తేవాలి
■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ప్రశాంతంగా ముగిసిన

## గ్రూప్-2 పరీక్షలు

■ రెండవ రోజు సగం మంది పరీక్షకు గైర్హాజరైన అభ్యర్థులు
■ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం





అంగన్వాడీ పిల్లలకు

## ఏకరూప దుస్తులు

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





# ఆదిలాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

**సగం మంది పరీక్షకు గైర్హాజరైన అభ్యర్థులు - పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం**

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. రెండోరోజు సైతం అభ్యర్థులు నిర్దేశిత సమయం కంటే ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకున్నారు. నిమిషం నిబంధన అమల్లో ఉన్న నేపథ్యంలో గంట ముందుగానే కేంద్రాల లోపలికి క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థులను అనుమతించారు. చాలాచోట్ల సమయం దాటిన తర్వాత వచ్చిన వారిని వెనక్కి తిరిగి పంపించేశారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల ముప్పై నిమిషాల వరకు, మధ్యాహ్నం మూడు నుండి సాయంత్రం అయిదు గంటల ముప్పై నిమిషాల వరకు పరీక్ష కొనసాగింది. అభ్యర్థులు హాల్ టికెట్ నంబర్లను సరిచూసుకున్న అనంతరం లోనికి వెళ్లారు. జిల్లాలో మొత్తం 29 కేంద్రాల్లో పరీక్షా జంగగా.. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పూర్తి ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలకు తావులేకుండా సెంటర్ల వద్ద 144 సెక్షన్ ను అమలు చేసి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం పది వేల 428 మందికి గాను 5773 మంది హాజరవ్వగా 55.36 శాతం హాజరు శాతం నమోదైంది. 4 వేల 655 మంది గైర్హాజరు కాగా 44.64 శాతం నమోదైంది. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 10428 మంది విద్యార్థులకు గాను 5761 మంది హాజరై, 4667 మంది గైర్హజరయ్యారయ్యారు.

**కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ...**

జిల్లా కేంద్రంలో ఉన్న పలు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలతో పాటు శాంతినగర్‌లోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలను విజిట్‌చేసి నిర్వాహకులు, అధికార యంత్రాంగానికి అవసరమైన సూచనలు చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి బయోమెట్రిక్, అభ్యర్థుల హాజరు శాతాన్ని, సిసి కెమెరాల పని తీరును పర్యవేక్షించారు. టిజీపీఎస్సీ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అటు ఎస్పీ సైతం పరీక్ష కేంద్రాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల, పరిసర ప్రాంతాలలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమల్లో ఉందన్నారు. ఎలాంటి సభలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు లేవని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ నిరంతరం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తుండాలని సూచించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష.. మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్



**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ఓ అభ్యర్థి గ్రూప్ 2 పరీక్ష మిస్ కాకుండా అత్యవసర సమయంలో ఓ జర్నలిస్ట్ సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని పరీక్ష కేంద్రమైన కాన్వెంట్ పాఠశాలకు ఉట్నూర్ కు చెందిన అభ్యర్థి సురేకె కేంద్రానికి 9.23 నిమిషాలకు చేరుకున్నారు. అయితే ఇదే పరీక్ష కేంద్రం పేరుతో మరొకటి రూరల్ లో ఉంది. రూరల్ పరీక్ష కేంద్రం అనుకోని పట్టణ పరీక్ష కేంద్రానికి అభ్యర్థిని వచ్చింది. సమయం లేదు.. ప్రయాణమేమో దూరం ఉంది. అప్పుడే అక్కడున్న ప్రముఖ ఛానల్ ఎన్టీవీ ఉమ్మడి జిల్లా స్టాఫర్ అంబటి సారంగపాణి స్పందించి స్వయంగా తన బైక్ మీద ఎక్కించుకో పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి లోపలికి వెళ్లేలాగా ప్రయత్నం చేసి తన మానవత్వాన్ని చాటారు. దింతో ఆమె ఆ జర్నలిస్ట్ కు కృతజ్ఞతలు తెలిపింది.

## టీఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా కిష్టన్న, అశోక్

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని అంబెద్కర్ భవనంలో జరిగిన టిఎస్ యూటీఎఫ్ 6వ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య గారి సమక్షంలో నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా కె.కిష్టన్న, జిల్లా పరిషత్ హైస్కూల్ కప్పర్ల, ప్రధాన కార్యదర్శిగా వి అశోక్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ గిమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 165 మంది జిల్లా మహాసభ ప్రతినిధులనుండి 81 మందితో జిల్లా కమిటీ ఎన్నికైంది. 15 మంది ఆఫీసు బేరర్లు, 12 మంది కన్వీనర్లుగా నూతన కమిటీ నిర్మాణం అయ్యింది. జిల్లా ఉపాధ్యక్షులుగా టి సూర్య కుమార్, ఎ సురేఖ, జిల్లా కోశాధికారిగా కె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులుగా ఎ స్వామి, గౌస్ మొహియుద్దీన్, ఎ ఇస్తారి, కుమ్ర శ్రీనివాస్, సి విలాస్, యం శ్యాం సుందర్, ఈ.శివన్న, కె.గణేష్, కె.శ్రీలత, మీరా, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా అశోక్ రెడ్డి, సభ్యులుగా ఓ అశోక్, గంగయ్య, కె.రాజశేఖర్, ఉమెన్ సబ్ కమిటీ కన్వీనర్ గా పి స్వరూపారాణి, సోషల్ మీడియా కన్వీనర్‌గా కె.శంకర్, కల్చరల్ కన్వీనర్‌గా లక్ష్మీ నారాయణ, అకాడమిక్ కన్వీనర్ గా జగదీష్, స్పోర్ట్స్ కన్వీనర్‌గా ఎ.సురేష్, ఎఫ్‌డబ్లుఎఫ్ కౌన్సిలర్ సభ్యులుగా ఎన్ గణేష్, ఎస్ చిన్నయ్యలను ఎన్నుకున్నారు.





## షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం..



**బోథ్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పిప్పల్ ధరి గ్రామానికి చెందిన బండారి కమలాకర్ అనే రైతు తన కొట్టంలో దాదాపు నాలుగు క్వింటాళ్ల పత్తి నిల్వ చేశాడు. ఈరోజు ఉదయం 10:00 గంటలకు షార్ట్ సర్క్యూట్ కావడం వల్ల తన కొట్టంలో ఉన్న పత్తి,స్ప్రింక్లర్లు, పైపులు కాలిపోయాయి అని రైతు తెలిపాడు. చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులకు తెలియడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు.

## ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుందని స్థానిక ఎంపీడీవో శశికళ తెలిపారు. సోమవారం మండలంలోని పోన్కల్ గ్రామంలో సర్వే అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆమె పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. ఎలాంటి అవకతవకాలకు తావివ్వకుండా సర్వేని పూర్తి చేయాలని సూచించారు.



## చెకుముకి పోటీల్లో తృతీయ స్థానం సాధించిన కిష్టాపూర్ పాఠశాల విద్యార్థులు



**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర స్థాయి చెకు ముఖి పోటీలలో పాల్గొని రాష్ట్రంలో తృతీయ స్థానం దక్కించుకున్నా కిష్టాపూర్ జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆకుల సిద్ధార్థ,ఈర్నాల అంజన్న ఆకుల అన్వేషలను అభినందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ తెలిపారు. కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా తృతీయ స్థానం సాధించిన విద్యార్థులు బహుమతులను అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గైడ్ టీచర్ బుచ్చి లింగయ్య, సైన్స్ టీచర్స్ కొట్టే రాజన్న పుప్పాల నాగేష్, జ్యోతి శీల తదితరులు ఉన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన ఆటో.. యువకునికి తీవ్ర గాయాలు

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**



మండలంలోని పిప్రి రైతు వేదిక సమీపంలోని రహదారిపై ద్విచక్ర వాహనం ఆటోకు ఢీకొని కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్వ యశ్వంత్ అనే యువకు నికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని పిప్రి గ్రామ రైతు వేదిక సమీపంలోని రహదారిపై ఎదురెదురుగా వస్తున్న ఆటో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకునికి తీవ్ర గాయాలు అవడంతో 108 ద్వారా జిల్లా కేంద్రంలోని రిమ్స్ తరలించినట్లు పేర్కొన్నారు.

## వారం రోజులు గడిచిన సమగ్ర ఉద్యోగుల సమ్మె

### మద్దతు తెలిపిన దివ్యాంగ చిన్నారులు..

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సోమవారం సమ్మె ఏడవ రోజుకు చేరుకోగా దివ్యాంగ విద్యార్థులు సంఘీభావం ప్రకటించారు. తమకు బోధించే ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నరనే విషయం తెలుసుకొని తల్లిదండ్రులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.. సీఎం సార్ వెంటనే స్పందించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు దీక్ష శిబిరానికి సందర్శించిన సంఘీభావ ప్రకటించారు. గాదిగూడ ఏంఈఓ మనోహర్ సంఘీభావం ప్రకటించారు. సంఘం నేతలకు పార్థసారథి కేశవ్ వెంకటి దీప్తి మల్లికా, ప్రియాంక నవీన, మంగేష్, దేవదర్శన్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మరో వ్యక్తి ప్రమేయం పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమైన శాంతి భద్రతలు సమస్యలు తలెత్తకుండా చూస్తూ ప్రజలకు సేవ చేయడం జిల్లా పోలిసుల పని అని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా పోలిస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు.

## గల్ఫ్ కార్మికునికి ఆర్థిక సహాయం



**జన్నారం, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామ నీవాసి గత రెండు వారాల నుండి కాలేయ (జాండీస్) వ్యాధితో బాధపడుతు కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు ఈ విషయాన్ని తెలుసుకున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ వారు గ్రామ కమిటీ సభ్యుడైన రేసవేని నాగన్నకు అండగా ఉండాలని వారి చికిత్స కొరకు కమిటీ మరియు సభ్యుల సహకారంతో సోమవారం రోజున వారికి 27,100 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. అయితే నాగన్న ఇంతకుముందు గతంలో కొన్ని సంవత్సరాలు గల్ఫ్ దేశంలో పనిచేసి సరైన జీతం లేక స్వగ్రామం అయినా రాంపూర్‌కు వచ్చి కూలి పనితో జీవనం కొనసాగిస్తున్నాడు ఈ మధ్యన ఆయనకు అనారోగ్యంతో హాస్పిటల్ వెళ్ళవలసి వచ్చింది ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ గల్బు కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ సంస్థ మరియు సభ్యులా సహకారంతో ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అలాగే విదేశాల్లో నుంచి తిరిగి వచ్చిన గల్ఫ్ కార్మికులకు తగిన ఉపాధి కల్పించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల వెంకటేష్ కోరారు. ఆపదలో ఉన్న గల్ఫ్ కార్మికునికి తమ సంస్థ తరుపున ఆర్థిక సహాయం అందించిన కార్మిక నాయకులకు, కార్మికులకు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల వెంకటేష్ కల్లెడ సత్తయ్య పాలగాని రామన్న కల్లెడ రవి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో పని చేస్తున్న డే, నైట్ వాచ్ మెన్స్, కుక్స్, కామాటీ, అవుట్ సోర్సింగ్ వర్కర్ల పెండింగ్‌లో ఉన్న ఆరు మాసాల వేతనాలు చెల్లించాలని సోమవారం కలెక్టరేట్ ఎదుట ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. ఐఎఫ్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మనందం మాట్లాడుతూ ఆరు మాసాలుగా వర్కర్లకు వేతనాలు అందడంలేదన్నారు. బడ్జెట్ విడుదల, బిల్లు ట్రెజరీ వెళ్ళడం, కాంట్రాక్టర్‌కు ఎప్పుడు చేరుతాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. నేరుగా వర్కర్ల ఖాతాల్లోకి జీతాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

# వారిని ఒప్పించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాం

## మంత్రి కొండా సురేఖ



**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టును ఇప్పటికే కన్వరేటివ్ రిజర్వు ఫారెస్టుగా డిక్లేర్ చేయడం జరిగిందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సోమవారం ఆమె శాసనమండలిలో మాట్లాడారు. ప్రత్యేక దృష్టితో కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టులో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. ప్రస్తుతం చలికాలం అయినందున ఫారెస్టు ఏరియాలో ఉండే వన్య ప్రాణులు సంచరించడం పెరగడంతో అక్కడ ఉండే ప్రాంతాల్లో గిరిజన, చెంచు ప్రజలకు ఇబ్బందులు తలెత్తున్నట్టు చెప్పారు. వన్య ప్రాణాలకు కూడా ఇబ్బందులు జరగకుండా ఫారెస్టు ఏరియాలో ఉన్న కొన్ని గ్రామాలను తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంలో అటవీ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు మంత్రి పేర్కొన్నారు. తరలించిన వారికి చాలా సదుపాయాలు కల్పించినట్టు వివరించారు. అయితే, ఏండ్ల తరబడి జీవనం అక్కడే అలవాటు పడిన వారికి అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. వారిని ఒప్పించి, మెప్పించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు చెప్పారు. బయటికి తీసుకొచ్చిన వారికి ఊరికే వదిలేయకుండా అన్నిరకాల వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. అంతమందికి ఇండ్లు కట్టించి... నీటి వసతి కల్పించి... వారికి ఉపాధి మార్గాలు చూపించినట్టు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే కొంత మందిని కొన్ని ప్రాంతాలకు మళ్ళించడం జరిగిందని చెప్పారు. వాళ్ళలో కొంత అవగాహన తీసుకొచ్చి.. వేరే ప్రాంతాలలో ఇండ్లు కట్టించి.. వాళ్ళకి బతుకుదెరువు కల్పించి ఆర్థికంగా సాయం చేస్తున్నామన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వు ఫారెస్టును కూడా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మాదిరి అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముకాడే ఉత్తం

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇంద్రవెల్లి మండలం అంజి గ్రామానికి చెందిన ముకాడే ఉత్తం ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి ఉత్తర్వులు అందినట్లు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ తెలిపారు. వైస్ చైర్మన్ గా గదిగూడ మండలానికి చెందిన సోయం మారుతి, డైరెక్టర్లుగా కోడప శ్రీకాంత్, చాహకటి మాణిక్ రావ్, ప్రకాశ్, అడే గణేష్, కోడప అచ్చుత్ రావ్, సిడం జంగు, పరశురామ్, సుమన్ బాయి, ఇంద్రభాయి ఎన్నికయ్యారు. ముకాడే ఉత్తం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రస్తుత మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారు. రైతులకు న్యాయం చేసేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఆయన తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి కాంగ్రెస్ పార్టీ గుర్తించి సముచిత స్థానాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలి





**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. టి.డి.పి. పట్టణ అధ్యక్షుడు టి.మణిరాంసింగ్ తన దరఖాస్తులో 1993లో నిర్మించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్కు చెందిన బొద్దుల రాజయ్య తాను వృద్ధుడిని అయి పక్షవాతం వ్యాధి బాధపడుతున్నానని, తన కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మం డలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం తిరు పతి తన తండ్రి పేరిట గ్రామ శివారులో గల భూమి వివరాలను తమకు తెలియకుండా పహా ణి రికార్డులలో మార్చారని, ఈ విషయమై సవ రించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం సంద్రలేపేట గ్రామానికి చెందిన గుమాస బానయ్య తన తండ్రి నుండి వరిపేట గ్రామ శివారులో వచ్చిన భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమిని తమకు తెలియకుండా ఎవరి పేరిట మార్పు చేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భా.జ.పా. కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య తన దరఖాస్తులో మండలంలోని పారుపల్లి-లింగన్నపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన వంతెనకు ఇరువైపులా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల కారణంగా ప్రయాణికులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పాటు పత్తి, ధాన్యం, గడ్డి ఇతరములు తరలించేందుకు ఇబ్బందిగా మారిందని, ఇట్టి విద్యుత్ తీగలను తొలగించి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా గ్రూప్-2 పరీక్షలు



**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరిగిన గ్రూప్-2 పరీక్షలు అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 15న జరిగిన పరీక్షకు 14 వేల 951 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా ఉదయం పరీక్షకు 7 వేల 446 మంది అభ్యర్థులు, సాయంత్రం పరీక్షకు 7 వేల 363 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ఈ నెల 16న జరి గిన పరీక్షకు 14 వేల 951 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండ గా ఉదయం పరీక్షకు 7 వేల 301 మంది అభ్యర్థులు, సాయంత్రం పరీక్షకు 7 వేల 293 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. నిబంధనల ప్రకారం పరీక్షా కేం ద్రంలోనికి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు అనుమతించడం జరుగలేదని తెలి పారు. అభ్యర్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, రవాణా ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించి ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్. షీట్లను రక్షణ చర్యల మధ్య తరలించడం జరిగిందన్నారు.

# ఈ నెల 18న మినీ జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారి ఎ. రవికృష్ణ

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ఆవరణలో గల ఉపాధి కల్పన కార్యాలయంలో ఈ నెల 18న ఉదయం 10.30 గం?లకు జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు మినీ జాబ్మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి ఎ.రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్స్-కరీంనగర్ సంస్థ నందు మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాలలో పని చేయుటకు 40 ఫార్మాసిస్టు పోస్టులకు పి.సి.ఐ. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్తో కూడిన డి/బి ఫార్మసి, 50 కస్టమర్ సపోర్ట్ అసోసియేట్, 100 జూనియర్ అసిస్టెంట్, 30 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్.ఎస్.సి./ఇంటర్/ఏదేని డిగ్రీ అర్హత కలిగి, 18-30 సం౹ఎల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9392310323, 9110368501లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.






## నిర్మల్ పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమైన

# జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సీఎం కప్ -2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం క్రీడలు యువతకు క్రీడా ప్రాముఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించడం జరిగిందని నేటి నుండి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబెడతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పథకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్ లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కొరకు నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుండి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కమార్ అహ్మద్, ఎఫ్.ఎ. సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని న్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## హడలెత్తిస్తున్న

# అడవి పందులు

- అడవి పందులదాడలో పంటలు ధ్వంసం
- లబోదిబోమంటున్న రైతులు



**వేమనపల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పంటలపై.. అడవి పందులు దాడులు చేస్తూ హడలెత్తిస్తున్నాయి. పంట పొలాల్లో.. అడవి పందులు దాడులు చేస్తూ హడలెత్తిస్తున్న ఘటన.. వేమనపల్లి మండలంలో ప్రతి రోజూ చోటు చేసుకుంటుంది. సంపుటం గ్రామంలో కుబిడే అంజన్న కంది పంటపై, అడవి పందులు తొక్కిసలాడి పంటను పూర్తిగా నాశనం చేశాయి. ఒక వైపు చల్లటి చలి మరో వైపు చీకట్లో అడవి పందులు స్వైర విహారం చేస్తుండడం వల్ల, అడవి పందుల బారి నుంచి పంటలను రక్షించుకునేందుకు అన్నదాతలు అగచాట్లకు గురవుతున్నారు. జొన్న పంట మధ్యలో ఎత్తైన అటుకును ఏర్పాటు చేసుకొని, డప్పుల మోతతో అడవి పందులు పొలాల్లోకి రాకుండా.. మరో పక్క పంట చుట్టూ చీరలు, జే వైర్లను చుడుతూ.. రైతులు రాత్రి జాగరణ చేస్తున్నారు. పెద్ద టార్చీలను వేసి బ్యాటరీ వెలుతురు పొలాలపై పడేలా గంటకోమారు రైతులు కలియ తిరుగుతూ పంటలను రక్షించుకునేందుకు యత్నిస్తున్నారు. తాజాగా అడవి పందుల బెడద నుంచి రక్షించుకునేందుకు చిన్న పాటి మైకును కొనుగోలు చేసి వివిధ రకాల శబ్దాలను రికార్డ్ చేసి పొలాల్లో పెడుతున్నారు. మైకులో చార్జింగ్ ఉన్నంత వరకు అరుస్తూ ఉండడంవల్ల అడవి పందులు జంకుతున్నాయని, రైతులు పేర్కొంటున్నారు. ఈ మైకుల మోతతో కాస్తా కునుకు తీసేందుకు అవకాశం ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. ఇంకొందరు రైతులు వంకాయ ఆటంబాంబులను కాలుస్తూ శబ్దాలు చేస్తుండటంతో అడవి పందులు బెదురుతున్నాయని తెలుపుతున్నారు. కొంత మేర ఇది ఆర్థిక భారంతో కూడినప్పటికీ తప్పడం లేదని రైతులంటున్నారు.

# పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ ఉక్కు పాదం



**బెల్లంపల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో ఆకస్మికంగా పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని పట్టుకున్నారు. రూ. 13, 220 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఐదు సెల్ ఫోన్లు కూడా దొరికాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్సై టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న ధర్మారం శివారు అడవి ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి చేశారు. ఈ సంఘటనలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లు ముత్తంపల్లికి చెందిన ఎగ్గే రాజు కుమార్, వేల్పుల సతీష్, చిన్న ధర్మారానికి చెందిన షేక్ అహ్మద్, ఎండి యాకిన్, ముత్యంపల్లికి చెందిన మారం శంకర్, చిన్న ధర్మానికి చెందిన సూరం శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా అరెస్టు అయ్యారు. పట్టుబడిన నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు కాసిపేట పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేలా

# పటిష్ట చర్యలు చేపట్టాలి

## సంబంధిత శాఖ అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం

**నిర్మల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**



సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, భూ సంబంధిత తదితర సమస్యలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న అర్జీలను వారంలోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సంక్షేమ వసతి గృహాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన విద్య, భోజన వసతులు కల్పించాలని, గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు. పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల..

తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు సోమవారం ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఉదయం, సాయంత్రం రెండు విడతల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జరగనుంది.

### ఇంటర్ మొదటి సంవత్సరం..

05-03-2025 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1
07-03-2025 - ఇంగ్లిష్ పేపర్-1
11-03-2025 - గణితం పేపర్-1ఏబీ బోటనీ పేపర్-1బీ పొలిటికల్ సైన్స్ పేపర్-1
13-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-1బీ హిస్టరీ పేపర్-1
17-03-2025 - ఫిజిక్స్ పేపర్-1బీ ఎకనామిక్స్ పేపర్-1
19-03-2025 - కెమిస్ట్రీ పేపర్-1బీ కామర్స్ పేపర్-1
21-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు)
24-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1బీ జాగ్రఫీ పేపర్-1

### ఇంటర్ ద్వితీయ సంవత్సరం

06-03-2025 - సెంకడ్ లాంగ్వేజ్ పేపర్-2
10-03-2025 - ఇంగ్లిష్ పేపర్-2
12-03-2025 - గణితం పేపర్-2ఏబీ బోటనీ పేపర్-2బీ పొలిటికల్ సైన్స్ పేపర్-2
15-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-2బీ హిస్టరీ పేపర్-2
18-03-2025 - ఫిజిక్స్ పేపర్-2బీ ఎకనామిక్స్ పేపర్-2
20-03-2025 - కెమిస్ట్రీ పేపర్-2బీ కామర్స్ పేపర్-2
22-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు)
25-03-2025 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2బీ జాగ్రఫీ పేపర్-2

# బెల్లంపల్లి హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన సీపీ

## పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి - రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్





**బెల్లంపల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్‌తో కలిసి సందర్శించి మొదట అర్మ్డ్ సిబ్బంది గౌరవ వదనం స్వీకరించి తరువాత బెల్లంపల్లి ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్ లను పరిశీలించారు. ఆర్ఐ లతో మాట్లాడి సిబ్బంది యొక్క వివరాలు, డ్యూటీ ల వివరాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది డ్యూటీ మరియు ప్రతి రోజు జరుగు ప్రోగ్రాం వివరాలు అడగి తెలుసుకున్నారు. హెడ్ క్వార్టర్ గ్రౌండ్ ను పరిశీలించి నూతనం గా వచ్చిన కానిస్టేబుల్ లకు స్పెషల్ పార్టీ విధులు సంబందించిన శిక్షణ కోసం గ్రౌండ్ మరియు బి ఓ ఎ సి అప్టికల్ శిక్షణ సంబందించిన ట్రాక్, అప్టీకల్స్ మరమ్మత్తు, ఫైరింగ్ రెంజ్ నందు టార్గెట్ ల ఏర్పాటు త్వరతగతి న పూర్తి చేయాలనీ ఎఆర్ అధికారులకు సూచించారు. హెడ్ క్వార్టర్స్ ఎప్పుడు పరిశీరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపి ఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,ఆర్ఐ శ్రీనివాస్ , సంపత్ లు పాల్గొన్నారు. పోలీ సులు గ్రామీణ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. ప్రజల సహకారం తోనే శాంతిభద్రతల పరిరక్షణ సాధ్య మవుతుందన్నారు. నెన్నెల పోలీస్‌స్టేషన్‌ను సోమవారం డీసీపీ భాస్కర్‌తో కలిసి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, మావోయిస్టుల ప్రభావం, వారి కుటుంబ సభ్యుల పరిస్థితులు, సానుభూతిపరుల గురించి ఆరా తీశారు. ఎక్కువగా జరుగుతున్న నేరాలు, రౌడి షీటర్లు, సస్పెక్ట్ షీట్ల వివరాలను ఎస్సై ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పలు సల హాలు, సూచనలిచ్చారు. ప్రతి గ్రామా న్ని తప్పకుండా సందర్శించాలని, పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఆయా శాఖల అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, సజావుగా ఎన్నికలు జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. యువత మత్తుప దార్థాల బారిన పడకుండా వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. విజబుల్ పోలీ సింగ్, నిరంతర పెట్రోలింగ్ నిర్వహిం చాలన్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఉన్నారు.

# ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట భోజన కార్మికుల ధర్నా



**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.పది వేలు ఇవ్వాలని, అన్నారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వేతనాలు చెల్లించా లన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్యామలదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి లింగాల చిన్నన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభు త్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారని దీంతో కార్మికులు అప్పులపాలౌతున్నారన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. చేసిన వాటికే బిల్లులు రాలేదని పైగా రాగి జావ పోయాలని బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. బిల్లులు విడుదల చేయ కుండా వండటం ఎలా అని ప్రశ్నించారు. కావున ప్రభుత్వం జోక్యం చేసుకొని బిల్లులు క్లియర్ చేయాలన్నారు.

**గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి...**

పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదని కార్మికుల జీతాలు పెదగంటా ఉన్న జీతా లు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు. కార్మి కులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదని మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలన్నారు. గుడ్లకు అదనం బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్స్ కు సప్లయ్ చేసినట్లుగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా సప్లయ్ చేయాలన్నారు. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని అన్నారు.

# ముథోల్ ఎస్సైని సన్మానించిన బీజేపీ నాయకులు

**ముథోల్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన ముథోల్ లోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన ఎస్సైసంజీవ్ కుమార్ ను సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల సమస్యల పరిష్కారం కోసం పోలిస్ సేవలు అవసరం అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయ పరంగా కృషి చేయాలని ఎస్సైని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న, పిఏసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, నాయకులు తాటెవార్ రమేష్, బత్తినోళ్ల సాయి,సాయినాథ్, లవన్, గంగ ప్రసాద్, శంకర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



## చలిదృష్ట్య పాఠశాల సమయంలో మార్పులు చేయాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

జిల్లావ్యాప్తంగా రోజురోజుకు చలి తీవ్రత పెరగడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కావున పాఠశాల సమయంలో మార్పులు చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్ రెడ్డి కోరారు. ఈ విషయమై సోమవారం కలెక్టరేట్ ఏవో రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత రెండు మూడు రోజులుగా జిల్లాలో విపరీతంగా చలి పెరిగిందన్నారు. దీనివల్ల విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా పాఠశాలలను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పనిచేసేలా సమయ మార్పుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులుజారిచేయలని కోరారు. గతంలో కూడా ఈ విధంగా చలి తీవ్రత పెరిగినప్పుడు విద్యార్థులు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ ఉదయం 10 గంటలకు సాయంత్రం నాలుగు గంటల వరకు అనుమతించినట్లు గుర్తు చేశారు.కార్యక్రమంలో నాయకులు, సంజీవరెడ్డి ఉన్నారు.



## ఈ నెల 17 నుండి సి.ఎం కప్-2024 జిల్లా స్థాయి పోటీలు

### జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు

**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం నిర్వహిస్తున్న సి.ఎం. కప్-2024 క్రీడా పోటీలలో భాగంగా ఈ నెల 17వ తేదీ నుండి జిల్లాలో స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదా నంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10.30 గంటలకు పోటీలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. 17వ తేదీన వాలీబాల్, బాస్కెట్బాల్, నెట్ బాల్, యోగ, 18వ తేదీన కబడ్డీ, బాక్సింగ్, తైక్వాండో, కిక్-బాక్సింగ్, 19న ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్బాల్, చెస్, సెవన్హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో, హ్యాండ్బాల్, ఉషూ, 21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్లో బ్యాడ్మింటన్, స్వి మ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాం శాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లోని 16 మండలాలు, 7 మున్సిపాలిటీల క్రీడాకారులు దాదాపు 3 వేల మంది క్రీడోత్సవాలలో పాల్గొంటున్నా రని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, క్రీడాకారులకు మధ్యాహ్న భోజన వసతి, వివిధ మండలాల నుండి వచ్చే క్రీడాకారులు సకాలంలో చేరుకొని క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## మన్యంపై మంచుదుప్పటి..

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**

వైవిద్య జిల్లా ఆదిలాబాద్, ఎండకాలం ఎండలు, వర్ష కాలం వర్షాలు, చలికాలం చలి.. ఇలా తీవ్రమైన చలితో ఆదిలాబాద్ మన్యం వణుకుతున్నది. రెండు రోజులుగా చలితో పాటు ఈదురుగాలుల కారణంగా జిల్లా ప్రజలు గజగజ వణుకుతున్నారు. తెలంగాణలోనే అత్యంత ఉష్ణో గ్రతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదవు తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం ఆర్లిలో 5.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు సమాచారం.

**ఆరు డిగ్రీల నమోదు గజగజ...**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బాగా విస్తరించి ఉన్న అటవీ ప్రాంతాల్లో విపరీతమైన చలి పెరిగింది. సాయంత్రం 6:00 కాకముందే ఈ ప్రాంతాల్లో చీకటి పడుతున్నది. ఉదయం ఏడు గంటలకు దాటితే గాని పొగ మంచు వీడడం లేదు. ఏడు గంటల తర్వాతనే తెల్లారిన వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో 6. డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది ఇది జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతగా అధికారులు చెబుతున్నారు.

# కదం తొక్కిన కొలాం..! కోలేవార్‌పై వివాదం

- మన్నెవార్లకు కోలేవార్ సర్టిఫికెట్ ఇవ్వొద్దు
- ఉమ్మడి జిల్లా నుంచి తరలి వచ్చిన కొలాం లు
- ఐటిడిఎ ఎదుట మహాధర్నా



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
అడవులే ఆటపట్టుగా మనుగడ సాగించే ఆదిమ గిరిజనులైన కొలాం లు కదంతొక్కారు. అడవి ఒడి నుంచి పోలోమని వందలాదిగా ఉట్నూర్ దారి పట్టారు. కొలాం గిరిజనులు మూకుమ్మడిగా మొదటి సారి రోడెక్కడం జిల్లా చరిత్రలోనే అరుదైన ఘటన.గతంలో జరిగిన ఆదివాసీ ఉద్యమాల్లో కొలాంలు కూడ భాగస్వాములయ్యారు. కానీ కొలాం జాతి ఏకమై స్వతంత్రంగా ఆందోళన బాట పట్టడం జిల్లాలో చర్చకు దారి తీసింది. వారి ఆందోళన ఒకే ఒక అంశంతొ ముడి పడి ఉంది. మన్నెవార్లు కొలెవార్‌గా చెలామణి అవుతు కోలేవార్ పేరిట కులం సర్టిఫికెట్ లు పొందతూ అసలైన కోలేవార్లు అయిన కొలాం ల మనుభావాలను దెబ్బతీయడమే కాకుండా కొలాంల మనుగడకే ప్రమాదం పొంచి ఉందనే భయాన్ని కొలాం గిరిజనులు వ్యక్తం చేస్తున్నారు. తమ ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకోరావాలని సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొలాం గిరిజనులు ఉట్నూర్ చేరుకొని ఉట్నూర్ లోని ఐటిడిఎ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. మన్నేవార్లలకు ప్రభుత్వం కేటాయించిన కొలవార్ పదాన్ని తొలగించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా కొలాం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టేకం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు మడవి గోవింద్ రావ్, రాష్ట్ర, జిల్లా నాయకులు బాలే రావ్, నగేశ్, భీం రావు , మహేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని మారు మూల ప్రాంతాల్లో కొలాం ప్రజలు నివాసం ఉంటున్నర న్నారు.కొలాం లు పీవీటీజీ జాబితాలో ఉన్నారని, పూర్వీకుల నుండి తాము మాతృ భాష గా కొలామీ





మాట్లాడుతున్నా మని ప్రభుత్వం తమను కొలావార్ గా గుర్తించిందన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన్నేవార్లను కూడా కోలవార్ గా ప్రకటించడాన్ని సమస్త కొలావార్ సమాజం అంత అసహనం వ్యక్తం చేస్తుందనీ, ఈ పదాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాలు కమిటీలను వేయాలన్నారు. 2021లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మన్నెవార్లను పీవీటీ జీలు గా గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, ఇప్పటి వరకు మన్నేవార్లకు కొలావార్ గా జారీచేసిన సర్టిపికెట్లలన్నిటింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్నకొలాం గిరిజనుల వద్దకు ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా వచ్చి మాట్లాడారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మహా ధర్నా గంటన్నర పాటు సాగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ధర్నాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రభుత్వం ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్ లో జిల్లా సంక్షేమాధికారి రౌఫఖాన్, మంచిర్యాల సి.డి.పి.ఓ. విజయలక్ష్మి లతో కలిసి పిల్లలకు ఏకరూప దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గల 319 అంగన్వాడీ కేంద్రాలలో 1 వేయి 810 మంది బాలికలు, 1 వేయి 827 బాలురు హాజరవుతున్నారని, ప్రభుత్వం నుండి 2 దశలలో 2 రకాల దుస్తులను ప్రతి ఒక్కరికి 2 జతల చొప్పున తయారు చేసేందుకు 5 వేల 59 మీటర్ల ఎరుపు రంగు, 1 వేయి 841 మీటర్ల తెలుపు రంగు, 2 వేల 612 మీటర్ల నీలం రంగు గల వస్త్రాలను అందించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట, మంచిర్యాల ప్రాజెక్టుల పరిధిలోని 319 అంగన్వాడీ కేంద్రాలలో హాజరవుతున్న బాలబాలికలకు దుస్తులు అందించడం జరుగుతుందన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలి






## క్రీడపోటీల్లో సత్తాచాటి ఆదిలాబాద్‌కు పేరు తేవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

**ఆదిలాబాద్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
క్రీడాపోటీల్లో తమ సత్తాచాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ -2024 క్రీడలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి క్రీడాకారులతో కలిసి జనగణమణ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం బెలూన్లను గాల్లోకి వదిలిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండలస్థాయిలో సిఎం కప్ 2024 క్రీడలను విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులను రాజర్షి షా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాస్థాయి పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 27 నుండి వచ్చే జనవరి 2వ తేదీ వరకు నిర్వహించే క్రీడలలో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఆరు రోజుల పాటు వివిధ రకాల క్రీడా పోటీలు జరుగుతాయని, జిల్లాస్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరికొన్ని రకాల క్రీడలు ఉంటాయని తెలిపారు. అంతకుముందు టాస్ వేసి క్రీడలను ప్రారంభించి బెస్ట్ ఆఫ్ లక్ తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అధారిటీ ఆఫీసర్ పార్థసారథి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, బండారి దేవన్న పాల్గొన్నారు.

**సోమవారం రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు జన విజ్ఞానవేదిక ముగింపు వేడుకల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు.**





## గిరిజనుల సమస్యలు

# పరిష్కరించాలి

**ఉట్నూర్, డిసెంబర్ 16 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. గాది గూడ మండలం శివన్నారా గ్రామానికి చెందిన రాజు తన కి ఆర్థిక సహాయం చేయించామని, ఉట్నూర్ మండలం పిట్లగూడ గ్రామానికి చెందిన పద్మపూల తనకి అంగన్వాడీ సెంటర్‌లో ఉద్యోగం కలిపించాలని, మంచిర్యాల మండలం మంచిర్యాల గ్రామానికి చెందిన లింగవ్వ తనకి మంజూరు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కావాలని కోరారు.పింఛన్, రెండు పడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబందించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్థులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ జనరల్ వసంత రావు,ఏపీవో పి వి టి జి మెస్రం మనోహర్ ఐసిడిఎస్సి ఉమాదేవి,డిపిఓ ప్రవీణ్, మేనేజర్ లింగు తదితర అధికారులు పాల్గొన్నారు.

